TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

**"టిఆర్‌సి-చర్చ-123**

**"తెలంగాణ రాష్ట్రం-ప్రజా సంఘాల పాత్ర"**

హైదరాబాద్, 31.05.2014:

**తెలంగాణ రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం' భవన్‌లో **"తెలంగాణ రాష్ట్రం-ప్రజా సంఘాల పాత్ర"** అనే అంశంపై 124వ చర్చా కార్యక్రమం జరిగింది. ఈ చర్చలో ప్రొ॥ జి. హరగోపాల్, హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, డా॥ సూరేపల్లి సుజాత, కన్వీనర్, తెలంగాణ భూమి రక్షణ సంఘం, శ్రీ మౌలానా హమీద్ మహ్మద్ ఖాన్, ప్రెసిడెంట్, మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్, శ్రీ ఎస్. జీవన్ కుమార్, ప్రెసిడెంట్, హ్యూమన్ రైట్స్ కమీషన్, డా॥ దొంతి నర్సింహారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చేతనా సొసైటీ .....వక్తలుగా పాల్గొన్నారు.

రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడబోతున్నది. మూడు తరాలుగా తెలంగాణ ప్రజలు కోరుకున్న రాష్ట్రం ఆవిర్భవించింది అని సంతోషపడుతున్న సమయంలో సంబరాలు చేసుకోలేని ఒక పరిస్థితి. ఎందుకంటే ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతాలను అవశేష ఆంధ్రప్రదేశ్‌లో కలపడంవల్ల ఆదివాసుల జీవితాలను నిర్వాసితులను చెయ్యడం జరిగింది. దీనివల్ల ఒక కంట సంతోషం. ఒక కంట కన్నీరు కారుస్తున్న పరిస్థితి. మరోవైపు వచ్చిన తెలంగాణ కుడా అనేక ఆంక్షలతో వచ్చింది. 10 సం॥ల ఉమ్మడి రాజధాని, ఉమ్మడి హైకోర్టు, ఉన్నత విద్యలో కామన్ ఎంట్రన్స్, శాంతి భద్రతలపై గవర్నర్ అధికారాలు లాంటివి అనేక ఆంక్షలు ఉన్నాయి. ఇంకోవైపు ఉద్యమ సమయంలో ప్రజలకిచ్చిన హామీలు ఉన్నాయి. దీనివల్ల యావత్ తెలంగాణ ప్రజానీకం తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే మా జీవితాలు మారుతాయనే ఆశతో ఉన్నారు. తెలంగాణ ప్రజల సమస్యలు పరిష్కరించడానికి రేపటి నుంచి ప్రజా సంఘాల పాత్ర చాలా అవసరముంది. ఎందుకంటే తెలంగాణ ఉద్యమంలో మొదటినుంచి ఉన్నది వీళ్ళే కాబట్టి. రాష్ట్రం వచ్చినాక దాని సరియైన ఫలాలు ప్రజలకు అందచేయడంలో ప్రజా సంఘాలు ముందు వరుసలో ఉండాల్సిన అవసరం ఉంది.

తెలంగాణ వనరులను పూర్తిగా ధ్వంసం చేస్తున్నారు. సింగరేణి ఓపెన్ కాస్టులకు సంబంధిమచి జరిగిన విధ్వంసాన్ని ఆపడంలో నీళ్ళు, నిధులు, నియామకాలు, సంస్కృతి....మొదలగు అంశాలలో పౌర సమాజం, ప్రజా సంఘాల పాత్ర చాలా అవసరం. ముఖ్యంగా హైద్రాబాద్‌కు అతి సమీపంలో ఉన్న రాచకొండలను కూడా సెజ్‌ల పేరుమీద విధ్వంసం చేస్తున్నారు. ఇలాంటి అనేక సమస్యలు తెలంగాణలో ఉన్నాయి. పారిశ్రామిక వ్యవస్థ, కార్మికులు, రైతుల సమస్యలు, బీడీ కార్మికులు, ఫ్లోరోసిస్ లాంటి అనేక సమస్యలు పరిష్కరించడంలొ ఎన్నికల సమయంలో పార్టీలు ఇచ్చిన హామీలు నెరవేర్చే క్రమంలోప్రభుత్వాలను సరియైన మార్గంలో నడపడంలో ప్రజా సంఘాలు పాత్ర చాలా అవసరం. ప్రజా సంఘాలు, పౌర సమాజం ఐక్యంగా ముందుకు వెళ్ళినపుడు మాత్రమే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మిడి నర్సింహారెడ్డి, పిట్టల శ్రీశైలం, గాదె గోపాల్‌రెడ్డి, ఎర్రమళ్ళ రాములు, మల్లిక్, డిపి రెడ్డి, ఎమ్ జనార్ధన్, పి. పాండు, జి. యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఈ చర్చా కార్యక్రమంలో తెలంగాణ రిసోర్స్ సెంటర్ ప్రచురించిన తెలంగాణ ఉద్యమ సంకలనం నెగడు-13 తెలంగాణలో గుట్టల విధ్వంసం సంకలనాన్ని ప్రొ॥జి హరగోపాల్‌గారు ఆవిష్కరించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రొ.జి. హరగోపాల్, డా. సూరేపల్లి సుజాత, ఎస్. జీవన్ కుమార్, డి. నర్సింహారెడ్డి, హమీద్ మహ్మద్‌ఖాన్, తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఛైర్మన్ ఎం. వేదకుమార్, బోనకుర్తి సోమేశ్వర్ మొ॥ వారు పాల్గొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**

**టిఆర్‌సి**